క్లుప్తంగా

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ఉపయోగం



ఫ్యామిలీ ఫిజీషియన్ గురించి వివరిస్తున్న వైద్యాధికారి కీర్తి సరోజ్

చినగంజాం: ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన గొప్ప కార్యక్రమం అని సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కీర్తి సరోజ్ అన్నారు. బుధవారం కడవకుదురులో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో వైద్యశిబిరం నిర్వహించారు. 104 మెడికల్ ఆఫీసర్ పి. శరత్ చంద్ర, డీఈఓ పాదిలి రాఘవ, పీహెచ్ఓ కె. స్మైలీ, ఏఎన్ఎం ఎం. శిరీష, పైలట్ చక్రి పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణలో అలసత్వం తగదు



కారంచేడులో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ

కారంచేడు: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో ఉపాధ్యాయులు అలసత్వంగా ఉండవద్దని ఎంఈఓ ఎంవీ సత్యాన్నారాయణ అన్నారు. బుధవారం కారంచేడు ఎన్‌టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ రికార్డులను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. కుకింగ్ నిర్వాహకులు తప్పకుండా నూతనంగా ఇచ్చిన మెనూ అమలు చేయాలన్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. హెచ్ఎం ఏ. అనూష, కుకింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

7న మండల సర్వసభ్య సమావేశం

కారంచేడు: ఈ నెల 7న మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి కారంచేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన జరగబోవు సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పర్చూరు: ప్రాజెక్టు పరిధిలోని 12 ఆయా పోస్టులకు ఈ నెల 10 లోపు పర్చూరు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ సుభద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్చూరు మండలంలో -6, కారంచేడు మండలంలో-2, ఇంకొల్లు మండలంలో-4 చొప్పున మొత్తం 12 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. మండలాల వారీగా పర్చూరు మండంలో పర్చూరు-12 కు ఓ.హెచ్, బోడవాడ-2 కు బీసీ-బి, నూతలపాడు-5 లో ఎస్టీ, చింతగుంటపాలెం-1లో ఓసీ, ఉప్పుటూరు-3లో బీసీ-డి, రమణాయపాలెంలో ఓసీ, కారంచేడు మండలంలో కారంచేడు-1లో ఓసీ, కారంచేడు-2లో ఒ.హెచ్, ఇంకొల్లు మండలంలో ఇడుపులపాడు-6లో బీసీ-ఎ, సూదివారిపాలెం -1లో బీసీ-డి, ఇంకొల్లు-9లో ఓసీ, నాగండ్ల-2లో ఎస్సీ వారీగా రిజర్వేషన్లు ఉన్నట్లు తెలిపారు.

ఆశ వర్కర్ పోస్టులకు దరఖాస్తులు

జె.పంగులూరు: మండల పరిధిలో రెండు ఆశ వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మల్లికార్జునరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూజిళ్ళపల్లి, రేణింగవరంలో ఒక్కొక్కటి చొప్పున రెండు పోస్టులు ఉన్నట్లు తెలిపారు. 8వ తరగతి పూర్తి చేసి, 25 నుంచి 39 వయస్సు మధ్య కలిగి, స్థానికులై ఉండాలని తెలిపారు. పూర్తి బయోడేటాతో పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు రావాలని తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండాలి

- రూ. 24 కోట్ల వ్యయంతో 19 కి.మీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆమంచి



ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్న ఆమంచి

ఇంకొల్లు (చినగంజాం): రోడ్డు నిర్మాణ పనుల్లో రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యత నిస్తూ త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. బుధవారం ఇంకొల్లు మండల కేంద్రం నుంచి పర్చూరు వరకు సుమారు 19 కి.మీ పొడవు కలిగి రూ. 24 కోట్లతో నిర్మాణం జరుపుకుంటున్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇంకొల్లు బొమ్మల సెంటర్‌లో నిర్వహించే కార్యక్రమానికి హాజరైన ఆయన ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సినిమా హాలు సెంటర్‌లో రోడ్డు నిర్మాణ పనులకు వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపనతో పాటు పనులు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సినిమా హాలు సెంటర్‌లో పశు సంచార వైద్య సేవ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా గోపూజ నిర్వహించి వాహనం ప్రారంభోత్సవానికి జెండా ఊపారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఇందులో భాగంగా సుమారు 19 కి.మీ పొడవు గల రోడ్డు నిర్మాణం చేపట్టడం మొదటి మెట్టు అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ అన్ని మండలాల్లో కార్యక్రమాలను చేపట్టడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తానన్నారు. ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు, చీరాల డీఈ నర్సింహులు, ఏఈ నాగార్జున, ఆర్‌అండ్ సిబ్బందితో పాటు ఎంపీపీ బండారు అనూష రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ తూమాటి చలమయ్య, సర్పంచ్ ఏజర్ల ప్రసన్న సైమన్ బాబు, మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, బండ్ల వెంకట సుబ్బారావు, ఉప సర్పంచ్ లతీఫ్, ఎంపీటీసీలు హయేషాబుడే, చిగురుపాటి మురళీకృష్ణ, ఆమంచి వెంకట సుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు సుభాని, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, కన్వీనర్ దండా చౌదరి, కో ఆప్షన్ సభ్యులు నూర్ అహ్మద్, పర్చూరు ఎంపీపీ మీనాకుమారి, మండల కన్వీనర్ కటారి అప్పారావు, తోకల కృష్ణమోహన్, పాటిబండ్ల గోపాలస్వామి, పి. రామకృష్ణారెడ్డి, అడపా సుధాకర్, బిల్లాలి డేవిడ్, పాదిలి రాఘవ, గడ్డం మస్తాన్‌వలి, వై. హరి ప్రసాద్, జి. రవిచంద్, ఆదియ్య, రాఘవేంద్రరావు, చిన్నబోయిన స్వామి, బండి సాంబయ్య, చినగంజాం మాజీ జెడ్పీటీసీ విష్ణునారాయణ, ఎంపీటీసీ తిరుపతిరావు, నియోజక వర్గ పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంచార పశువైద్యశాల వాహనం ప్రారంభంలో గోపూజ చేస్తున్న ఆమంచి

పర్యాటక ప్రదేశంగా శింగరకొండ

- రూ. 1.59 కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన

అద్దంకి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. క్షేత్రంలో రూ.65.61లక్షల నిధులతో మారుతిభవన్ వసతి గదుల ఆధునికీకరణ, రూ.45 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, రూ.34 లక్షలతో మాడ వీధుల ఏర్పాటు, రూ.15 లక్షలతో కార్యాలయ భవనానికి ముందర సీసీ రహదారి నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. చైతన్య మాట్లాడుతూ పనులను తిరునాళ్ల నాటికి పూర్తి చేసేలా చూడాలని ఏసీ సుభద్రకు చెప్పారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోట శ్రీనివాసకుమార్, సభ్యులు, వైఎస్సార్‌సీపీ పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేశ్, మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో రాష్ట్రం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందని కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం పట్టణంలోని రెండో వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఆయా గృహాల వారికి పథకాల ద్వారా అందిన లబ్ధి పత్రాలను అందజేశారు. వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కె. అనంతలక్ష్మి, పూనూరి నరేంద్ర, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ బాజీ వలి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, వలంటీర్లు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.



అద్దంకి: అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బాచిన కృష్ణ చైతన్య

అభివృద్ధికి అండగా నిలవండి

అద్దంకి: అభివృద్ధి విషయంలో అంతా అండగా నిలవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గడప గడప కార్యక్రమానికి బుధవారం హాజరైన కృష్ణ చైతన్యకు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు కలిసి పలు సమస్యలను లిఖిత పూర్వకంగా విన్నవించారు. ముఖ్యంగా ట్రాఫిక్ పెరిగిన దృష్ట్యా ప్రతి సెంటర్‌లో ఓ కానిస్టేబుల్‌ను నియమించాలని, గుండ్లకమ్మలో చెత్తా చెదారం వేయకుండా చూడటంతో పాటు, చిల్లచెట్లను తొలగించాలని కోరారు. కాకానిపాలెం శ్మశాన వాటికు కరెంట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మంజూరు చేయాలని, ప్రజారోగ్య దృష్ట్యా పట్టణంలో ఆక్సిజన్ ఇచ్చే మొక్కలను నాటించాలని కోరారు. దీనిపై చైతన్య సానుకూలంగా స్పందించారు.

కృష్ణ చైతన్యను కలిసిన సీఐ రోశయ్య

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ రోశయ్య బుధవారం రాత్రి స్థానిక ఆర్ అండ్ బీ బంగ్లాలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న చైతన్య

ఘనంగా భీష్మ ఏకాదశి



విష్ణు సహస్ర నామ ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరిస్తున్న అర్చకులు

యద్దనపూడి: చింతపల్లిపాడు శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో బుధవారం సనాతన సంస్కృతి, సంప్రదాయ ప్రచార సమితి ఆగమ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆగమాచార్యులు నారాయణం శ్రీనివాసాచార్యులు చెన్నకేశవ స్వామి వారికి ప్రభాత తోమాల సేవ, మూల వరులు విశేష అర్చనలు నిర్వహించి, భీష్మ పితామహుడు అంపశయ్యపై ఉండి శ్రీ మహా విష్ణువు ప్రాశస్త్యాన్ని, విష్ణు సహస్ర పారాయణ రూపంలో వివరించిన బాష్యాన్ని భక్తులకు వివరించారు.

చినగంజాం: భీష్మ ఏకాదశి పురస్కరించుకొని స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. మహిళా భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది, విద్యార్థులు

చీరాల అర్బన్: రక్తదానం చేయడం వలన ఆపద సమయంలో ఉన్నవారిని ఆదుకోవచ్చని ఆర్టీసీ చీరాల డిపో ఇన్‌చార్జి మేనేజర్ అజితకుమారి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం చీరాల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి, ఆపద్బంధువు బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అసిస్టెంట్ మేనేజర్ కళ్యాణి, ట్రాఫిక్ ఇన్‌చార్జి పి.వి రావు, రోటరీ క్లబ్ క్షీరపురి అధ్యక్షుడు నన్నపనేని రామకృష్ణ, డాక్టర్ రవితేజ, డాక్టర్ విజయకుమార్, తాడివలస దేవరాజు, రావి వెంకటరమణారావు, బ్లడ్ బ్యాంక్ ఎండీ సంతోష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు నలుగురు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో యాజమాన్యం

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కరూర్ వైశ్యా బ్యాంకుకు నలుగురు విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణరావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో బుధవారం తెలిపారు. కళాశాల 2023 సంవత్సరంలో ఎంబీఏ పూర్తి కాబోచే విద్యార్థులకు బ్రాండ్ సేల్స్ అండ్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు విజయవాడ సిద్ధార్థ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. నలుగురు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వేణు గోపాలరావు తెలిపారు. ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్న డి. సుప్రజ, జి. పూజ, పి. దీపిక , వై. రమ్య ఎంపికైనట్లు ఎంబీఏ విభాగాధిపతి ఆర్. ఇమ్మానియేల్ తెలిపారు. ప్రాంగణ ఎంపిక అధికారి ఎస్. పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

బోధనోపకరణాలతో ప్రత్యక్ష బోధన

పర్చూరు: బోధనోపకరణాలతోనే పిల్లలకు ప్రత్యక్ష బోధన చేయడం వల్ల సులభంగా అర్థం చేసుకోగలరని ఎంఈఓ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం వీరన్నపాలెంలోని గోరంట్ల బుచ్చిపాపయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు దాత గోరంట్ల వాసుబాబు ఆర్థిక సహకారంతో బోధనాభ్యసన పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా బండ్ల రామనాథం బాబు హాజరై ప్రారంభించారు. సర్పంచ్ ఎస్. విజయకుమారి, ఎంపీటీసీ పుల్లెల పద్మావతి, అతిథులు చిట్టినేని సురేష్‌బాబు, జి.శేషగిరిరావు, సి.హెచ్.సుబ్బారావు, జి.రాఘవేంద్రరావు, ప్రధానోపాధ్యాయులు టి. శ్రీనివాసరావు, ఈదర రాజశేఖర్, కొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, స్కూల్ అసిస్టెంట్ కె.సునీత, ఎస్.సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఎంపీపీ ఎన్నిక ఏర్పాట్ల పరిశీలన

సంతమాగులూరు (అద్దంకి): మండల అధ్యక్షుడి రాజీనామాతో ఖాళీగా ఉన్న మండల అధ్యక్ష పదవికి ఈ నెల 3న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాంబశివరావు ప్రకటించారు. ఎన్నిక ఏర్పాట్లను చీరాల ఆర్డీవో సరోజిని, డిప్యూటీ సీఈవో హనుమంతరావు, డీఎల్‌డీవో రాజేష్, అశోక్ వర్ధన్, ఈవోపీఆర్ఆర్డీ ప్రసాదరావు బుధవారం పరిశీలించారు. ఎస్సై నాగశివారెడ్డి ఉన్నారు.

నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయండి



బల్లికురవలో పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్న ఎంపీడీవో వలంటీర్లు

బల్లికురవ: ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పింఛన్లను నూరు శాతం పంపిణీకి వలంటీర్లు కృషి చేయాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. బుధవారం తెల్లవారు జామున 5 గంటల నుంచే బల్లికురవ, కొత్తపాలెం, గుంటుపల్లి, నక్కబొక్కలపాడు గ్రామాలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ పరిశీలించారు. పింఛన్ల లబ్ధిదారులకు ఎంపీడీవో, సర్పంచ్‌ల చేతుల మీదుగా సొమ్ము పంపిణీ చేశారు. 3 రోజుల పాటు సొమ్ము పంపిణీతో అక్విటెన్స్‌లు కార్యాలయంలో అందజేయాలన్నారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేత

అద్దంకిరూరల్: అద్దంకిలోని శ్రీరామ్ నగర్‌లో నివాసం ఉంటున్న వేటగిరి వెంకయ్య అనారోగ్యంతో ఒంగోలు కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం వలంటీర్ శ్యామల ఒంగోలులోని వైద్యశాలకు వెళ్లి వైఎస్సార్ ఫించన్ కానుకను అందజేశారు.

పర్చూరు ఎస్సైగా చెంచు ప్రసాద్



పర్చూరు ఎస్సైగా చెంచుప్రసాద్

పర్చూరు: స్థానిక ఎస్సైగా ఎస్. చెంచుప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల జిల్లా ఎస్బీ ఎస్సైగా చెంచుప్రసాద్ పనిచేస్తూ బదిలీపై పర్చూరుకు వచ్చారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి.వి.చౌదరి బాపట్ల జిల్లా వీఆర్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంఆర్‌పీ ధరలకే ఎరువుల విక్రయాలు



ఈ పంట నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ

సంతమాగులూరు (అద్దంకి): ఎంఆర్‌పీ ధరలకే ఎరువును విక్రయించాలని మార్టూరు ఏడీఏ అన్నారు. బుధవారం ఇ- పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం సంతమాగులూరులోని డీలర్ పాయింట్లను పరిశీలించారు. ఎంఆర్‌పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాయంత్రం ఆర్బీకే సిబ్బందికి మొక్కజొన్న పంట సాగుపై శిక్షణ ఇచ్చారు. ఏవో లావణ్య, ఆర్బీకే అధికారులు పాల్గొన్నారు.

కులదూషణ కేసుపై విచారణ



కులదూషణ కేసుపై విచారణ నిర్వహిస్తున్న డీఎస్పీ రమణ

చినగంజాం: కులదూషణ కేసుకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక డీఎస్పీ బీవీ రమణ బుధవారం విచారణ నిర్వహించారు. చినగంజాం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆయన సంఘటనా స్థలానికి వెళ్ళి విచారించినట్లు ఎస్ఐ కట్టా అనూక్ తెలిపారు. సర్వే నంబర్ 898లో కట్టా శ్రీనివాసరావు అనే వ్యక్తి మొక్కలు నాటాడు. ఆ భూమిలో గున్నమనేని ప్రతాప్ కుమార్, మరో నలుగురు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి మొక్కలు నరికి వేస్తుండగా అడ్డుకోబోయిన శ్రీనివాసరావు తల్లిని, మరదలిని కులం పేరుతో దూషించడమే కాక, కొట్టాటకు దిగారు. దాంతో శ్రీనివాసరావు కోర్టును ఆశ్రయించడంతో డీఎస్పీ విచారణ నిర్వహించారు.

మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మృతికి ఎమ్మెల్సీ నివాళి



అందె కస్తూరి బాయి భౌతికకాయానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అందె కస్తూరి బాయి మంగళవారం మరణించగా.. బుధవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కస్తూరి బాయి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, పార్టీ నాయకులున్నారు.

బూత్ స్థాయిలో బలోపేతం చేయాలి

చీరాల అర్బన్: బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బిట్రా శివన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో బాపట్ల జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణారావు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ మకుటం శివ, రేపాక మంగతాయరు, రాంపల్లి జగన్నాథ శాస్త్రి, సుగ్గున గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సాయం

చినగంజాం: టెన్త్, ఇంటర్ పూర్తి చేసుకొని ఆర్థిక స్థోమత కారణంగా ఉన్నత చదువులు చదవలేని విద్యార్థులకు చెన్నై అగరం ఫౌండేషన్ నిర్వాహకులు సాయం చేసేందుకు ముందుకు వచ్చినట్లు భారత్ నిర్మాణ్ వలంటీర్ ఈ గోవింద స్వామి తెలిపారు. తమిళ సినీ హీరోలు సూర్య, కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగరం ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సాయమందిచనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9966726075 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

గ్రంథాలయ వ్యాసానికి అళగప్ప యూనివర్శిటీ గుర్తింపు



నాసిక శివాజీకి అభినందనలు తెలుపుతున్న కళాశాల యాజమాన్యం

చీరాల: దేవాంగపురి గ్రామానికి చెందిన నాసిక శివాజీ రచించిన గ్రంథాలయ వ్యాసానికి తమిళనాడులోని అళగప్ప యూనివర్శిటీ హోం- 2023 అంతర్జాతీయ సమావేశంలో స్థానం లభించింది. వల్లూరులోని ఇంజినీరింగ్ కాలేజీలో గ్రంథపాలకుడుగా పనిచేస్తున్న నాసిక శివాజీ తమిళనాడు అళగప్ప యూనివర్శిటీ గత నెల 30,31 తేదీల్లో నిర్వహించిన డిపార్టుమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ హోం- 2023 అంతర్జాతీయ సమావేశంలో'మెరుగైన, బలమైన దేశం కోసం బహుళ సాంస్కృతిక విద్య ద్వారా దేశంలో పట్టణ విద్య మెరుగుపరచడం' పొందుపరచిన రచనకు స్థానం లభించింది. కళాశాల చైర్మన్ ఇ.చిన్నరంగమన్నార్, ప్రిన్సిపాల్ కె.వి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ ఎ.వి భాస్కరరావు అభినందనలు తెలిపారు.



